క్లుప్తంగా

పుస్తకావిష్కరణ



'విద్యార్థులంతా విజేతలే' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డీఈఓ లింగేశ్వరరెడ్డి

గజపతినగరం: మండలంలోని మరుపల్లి ఉన్నత పాఠశాల హిందీ పండిట్ బోగి పైడినాయుడు రచించిన 'విద్యార్థులంతా విజేతలే' పుస్తకాన్ని డీఈఓ లింగేశ్వరరెడ్డి విజయనగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఉపాధ్యాయుడును డీఈఓ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవడం, పాఠాలను సులభంగా అర్థం చేసుకునే విధానం, నైతిక విలువలతో కూడిన విద్య, తదితర అంశాలు ఈ పుస్తకంలో ఉన్నాయని అన్నారు. విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. డీసీఈబీ చైర్మన్ రాజు, సీఎంఓ ఆదినారాయణ, బొండపల్లి ఎంఈఓ అల్లు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత



యోగాపై అవగాహన కల్పిస్తున్న శిక్షకుడు శివప్రసాద్

బొండపల్లి: రోజూ యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రముఖ యోగా గురువు పత్రీజీ ప్రధాన శిష్యుడు ఎస్.శివప్రసాద్ అన్నారు. స్థానిక షిర్డీ సాయి ధ్యాన మందిరం ఆవరణలో యోగాపై బుధవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మారిన జీవనవిధానం, వృత్తి పరమైన ఒత్తిళ్లతో చాలామంది మానసిక సమస్యలు, రోగాల బారినపడుతున్నారన్నారు. వాటన్నింటి నుంచి ఉపశమనం కలిగించే దివ్య ఔషధం యోగా మాత్రమేనని అన్నారు. అలాగే మాంసాహారానికి దూరంగా ఉండాలని చెప్పారు. పిరమిడ్ సేవాదళ్ జిల్లా కన్వీనర్ వి.రామకృష్ణరాజు, జె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లోనూ రాణించాలి



ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ అప్పారావు, అధ్యాపకులు

వేపాడ: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, అన్ని రంగాల్లోనూ రాణించాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు అన్నారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని, శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదపడతాయన్నారు. విజేతలకు ఆగస్టు 15న బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం



శిబిరంలో వైద్యసేవలందిస్తున్న జెమ్స్ వైద్యులు

చీపురుపల్లి: స్థానిక లయన్స్‌క్లబ్ హాల్‌లో లయన్స్‌క్లబ్, లయన్స్ స్టార్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మెగా వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ బెల్లాన వంశీకృష్ణ ప్రారంభించారు. శ్రీకాకుళం జిల్లా రాగోలుకు చెంది న జెమ్స్ ఆస్పత్రి వైద్య బృందం కార్డియాలజీ, ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్, సాధారణ వ్యాధులకు సంబంధించి సేవలందించింది. 160 మందికి వైద్యపరీక్షలు చేసి, 36 మందిని మెరుగైన వైద్యం కోసం జెమ్స్ ఆస్పత్రికి రిఫర్ చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ఎస్.సన్యాసిరావు, డి.సీతారామరాజు, ఎస్.వి.జి.శ్రీనివాసరావు, కొమ్ము చిరంజీవి, పనస వెంకట్, జిల్లెళ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



బదిలీ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న హెచ్ఎం, టీచర్లు

చీపురుపల్లి: స్థానిక రామాంజనేయకాలనీ ఉన్నత పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులకు హెచ్ఎం కంది గోపి ఆధ్వ ర్యంలో ప్రస్తుత ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. బదిలీ అయిన ఉపాధ్యాయులు మంతిన సుశీల, వలి రెడ్డి రవీంద్రనాయుడు, శ్రీరాములు, జానకీరామ్, సంతోష్‌ను ఆ పాఠశాలలో బుధవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల, విద్యార్థుల విద్యాభివృద్ధికి వారు చేసిన కృషిని హెచ్ఎం కొనియాడారు. ఉపాధ్యాయులు తిరుపతిరాజు, శ్రీనివాస్, శ్రీరాములు, రామకృష్ణ, నర్సింహరావు, నస్రీన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



జామి: మహిళలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



మెరకముడిదాం: ఎం.రావివలసలో పథకాల బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అందజేస్తున్న నాయకులు, అధికారులు

జామి: ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. జామి సచివాలయం-3 పరిధిలో బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్య క్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి పథకాల అమలు తీరు, సమ స్యలపై ప్రజలను ఆరా తీశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పని చేస్తున్నారని అన్నారు. సచివాలయ, వలంటీ ర్ వ్యవస్థ ద్వారా అవినీతిరహిత పాలన అందిస్తున్నారని చెప్పారు. మండల జేసీఎస్ ఇన్‌చార్జి శీరెడ్డి చందునాయుడు, స్థానిక సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, ఎంపీటీసీ లు సూరి దేముడు, పి.నరసింహనాయుడు, నాయకుడు అల్లు సత్యాజీ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికం



చీపురుపల్లిరూరల్: కెల్లపాలెంలో లబ్ధిదారులకు సీఎం జగన్ సందేశ పత్రాన్ని అందజేస్తున్న నాయకులు, అధికారులు

మెరకముడిదాం: అర్హతే ప్రామాణికంగా పార్టీలకతీతంగా పథకాలను అందిస్తున్నామని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, వైఎస్సార్‌సీపీ నాయకుడు తాడ్డి వేణుగోపాలరావు అన్నారు. మండలంలోని ఎం.రావివలస గ్రామంలో రెండోరోజు బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. అధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించడంతో పాటు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ ఎం.రత్నం, తహసీల్దార్ విజయభాస్కర్, స్థానిక ఎంపీటీసీ సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు పిన్నింటి బాల, పల్లి కృష్ణమూర్తి, టి.ఈశ్వరరావు,టి.రామ్మోహన్ పాల్గొన్నారు.

ఆశీర్వదించండి

చీపురుపల్లిరూరల్: అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసుల నాయుడు, మండల ప్రజాప్రతినిధులు కోరారు. మండలంలోని పేరిపి పంచాయతీ పరిధి కెల్లపాలెం గ్రామంలో ప్రజాప్రతినిధులు, అధికారు లు, నాయకులు బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు.సర్పంచ్ కోరాడ పృథ్వీ, ఎంపీడీఓ కె.రామకృష్ణరాజు, తహసీల్దార్ ఎం.సురేష్, కోరాడ నారాయణరావు, మీసాల వెంకటరమణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేలతల్లికి, వీరులకు వందనం

నాభూమి -నాదేశం, నేల తల్లికి నమస్కారం-వీరులకు వందనం కార్యక్రమాన్ని ఎస్.కోట, గజపతినగరం, చీపురుపల్లి నియోజకవర్గాల్లో బుధవారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయులకు, దేశం కోసం ప్రాణాలర్పించిన వీరులకు నివాళులర్పించారు. ర్యాలీలు చేశారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటారు. కొత్తవలస మేజర్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నాభూమి -నాదేశం, నేల తల్లికి నమస్కారం- వీరులకు వందనం శిలాఫలకాన్ని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అనంతరం కొత్తవలస సచివాలయం- 4 ప్రాంగణంలో మొక్కలు నాటారు.

- కొత్తవలస/ లక్కవరపుకోట/ బొండపల్లి/జామి/వేపాడ/చీపురుపల్లిరూరల్



కొత్తవలస: కొత్తవలస సచివాలయం-4 ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు



లక్కవరపుకోట: మల్లివీడులో నాభూమి - నాదేశం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు



చీపురుపల్లిరూరల్: కర్లాంలో మొక్కలు నాటుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



చీపురుపల్లిరూరల్: గరివిడి మండలం బాగువలసలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు



చీపురుపల్లిరూరల్: గరివిడి వెటర్నరీ కళాశాలలో మొక్కలు నాటుతున్న అసోసియేట్ డీన్, సిబ్బంది



వేపాడ: జాకేరులో దీపాలు వెలిగించి వీరులకు వందనం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



జామి: జె.డి.వలసలో స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి అర్పిస్తున్న ఎంపీపీ అరుణ తదితరులు



జామి: కుమరాంలో మాట్లాడుతున్న డ్వామా పీడీ ఉమాపరమేశ్వరి



బొండపల్లి: ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ చలం నాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు,అధికారులు

సంక్షిప్తంగా...

ఈ-క్రాప్ తప్పనిసరి

బొండపల్లి: రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను తప్పనిసరిగా ఈ-క్రాప్‌లో నమోదు చేసుకోవాలని ఏఓ పి.వి.మల్లికార్జునరావు తెలిపారు. రైతులు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో వీఏఏలను సంప్రదించి ఖరీఫ్ పంటల వివరాలను ఈ-క్రాప్ చేయించుకోవాలని సూచించారు. ఆధార్ నంబర్‌తో పాటు వన్‌బీ, మొబైల్ నంబర్ తీసుకుని వెళ్లాలని చెప్పారు.

సెప్టెంబర్ 15 వరకు గడువు

దత్తిరాజేరు: ఖరీఫ్ పంటల వివరాలను రైతులుసెప్టెంబర్ 15వ తేదీ లోగా ఈ-క్రాప్ చేయించుకోవాలని ఏఓ అనురాధ బుధవారం ఓ ప్రకటనలో సూచించారు. వ్యవసాయ, రెవెన్యూ సిబ్బంది పొలాల వద్దకు వచ్చి పంట ను, రైతును ఫొటో తీసి ఈ-క్రాప్‌లో నమోదు చేస్తారని వివరించారు. ఈ-క్రాప్‌లో నమోదైతేనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేస్తారని, ప్రకృతి వైపరీత్యాలకు పంట దెబ్బతింటే ప్రభుత్వం నుంచి పరిహారం అందుతుందని పేర్కొన్నారు.

సేవలతోనే గుర్తింపు



ఎంఈఓ-2 శ్రీనివాసరావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

గుర్ల: ఏ ఉద్యోగికి అయినా సేవలతోనే గుర్తింపు, గౌరవం లభిస్తుందని పెదబంటుపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం కె.శ్రీనివాసరావు అన్నారు. ఆపాఠశాలలో హెచ్ఎంగా పనిచేసి ఎంఈఓ-2 గా పదోన్నతి పొందిన మజ్జి శ్రీనివాసరావును ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా సన్మానించారు.

చిరుధాన్యాల పంటల పరిశీలన

కొత్తవలస: మండలంలోని గనిశెట్టిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న చిరుధాన్యాల పంటలను కొత్త వలస డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్.విజయ బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాల సాగును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. ఏఓ శరణ్య తదితరులు పాల్గొన్నారు.

సౌండ్ సిస్టమ్ వితరణ

లక్కవరపుకోట: మండలంలోని గొల్జాం ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన తూర్పాటి నారాయణరావు రూ.15వేల విలువైన సౌండ్ సిస్టమ్‌ను బుధవారం అందజేశారు. దాతకు ఇన్‌చార్జ్ హెచ్ఎం ఇందుకూరి అశోక్‌రాజు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

21 నాటికి సర్వే పూర్తిచేయాలి

కొత్తవలస: మండలంలో ఇంటింట ఓటర్ల జాబితా సర్వేను ఈనెల 21వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఇన్‌చార్జి తహసీల్దార్ టి.రమేష్ బీఎల్ఓలు, సూపర్ వైజర్లను ఆదేశించారు. స్థానిక ఎన్‌జీఓ కార్యాలయంలో బీఎల్ఓలు, సూపర్‌వైజర్లతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. మండలంలో 67 పోలింగ్ బూత్‌ల పరిధిలో 21,935 ఇళ్లలో 56,697 మంది ఓటర్లు ఉన్నార న్నారు. నేటికి సుమారు 60 శాతం సర్వే పూర్తయిందని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకు లు, బూత్ లెవెల్ ఏజెంట్ల సమక్షంలో సర్వే త్వరగా పూర్తిచేయాలని సూచించారు. రీసర్వే డీటీ కోట అప్పారావు పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణ



పెదమానాపురంలో వార్డు మెంబర్ స్థానానికి జెడ్పీటీసీ రాజేశ్వరితో కలిసి నామినేషన్ వేస్తున్న రాములమ్మ

గజపతినగరం: పంచాయతీ వార్డు మెంబర్లు, సర్పంచ్‌లు ఉపఎన్నిక నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం రెండో రోజు బుధవారం లోగిశ హైస్కూల్‌లో కొనసాగింది. నామినేషన్ల ప్రక్రియను జిల్లా పంచాయతీ అధికారి ఎల్.వి.ఎన్.ప్రసాద్ పరిశీలించారు. జిన్నాం పంచాయతీ 5వ వార్డు మెంబర్ స్థానానికి కిలారి చిన్నయ్య నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి సీహెచ్.రమేష్‌కుమార్‌కు సమర్పించారు. ఎంపీడీఓ కిశోర్ కుమార్,అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లాలబాబు పాల్గొన్నారు.

దత్తిరాజేరు మండలంలో..

దత్తిరాజేరు: మండలంలో పెదమానాపురం పంచాయతీ 11వ వార్డుకు నిర్వహిస్తున్న ఉప ఎన్నికకు బుధవారం ఒక నామినేషన్ దాఖలు అయిందని రిటర్నింగ్‌అధికారి, ఈఓపీఆర్డీ వాణిశ్రీ తెలిపారు. పెదమానాపురం సచివాలయంలో జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, సర్పంచ్ గొటివాడ దాసుతో కలిసి 11వ వార్డు మెంబర్ స్థానానికి బొత్స రాములమ్మ నామినేషన్ వేశారు.

ఆర్థికాభివృద్ధి సాధించాలి

గజపతినగరం: మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలని జెడ్పీటీసీ సభ్యుడు గార తవుడు సూచించారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో కుట్టు శిక్షణ పొందిన రెండో బ్యాచ్ మహిళలకు వెలుగు కార్యాలయంలో బుధవారం సర్టిఫికెట్లు అందజేశారు. పురిటిపెంట సర్పంచ్ శొంఠ్యాన విజయలక్ష్మి, గజపతినగరం పీఏసీఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, వెలుగు ఏపీఎం యు.జగదీష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సులభంగా నేర్చుకునేలా బోధన

వేపాడ: ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు సులభంగా ఇంగ్లిష్ పదాలు నేర్చుకునేలా బోధన చేయాలని ఎంఈఓ-2 బాలభాస్కరరావు ఉపాధ్యాయులకు సూచించారు. ముకుందపురం ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. విద్యార్థుల హాజరు, వర్క్‌బుక్స్, పాఠశాలలో వసతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఆంగ్ల పదాలను చదివించారు.

మహిళకు రిమాండ్

లక్కవరపుకోట: గంగుబూడి జంక్షన్ వద్ద పెట్రోల్ బంకు సమీపంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కొత్తవలస మండలం ఉత్తరాపల్లి గ్రామానికి చెందిన మహిళ సింగంపల్లి కాంతను ఎస్ఐ ముకుందరావు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. నిందితురాలి నుంచి ఏడు మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కొత్తవలస కోర్టులో హాజరుపరచగా, కోర్టు రిమాండ్ విధించిందని ఎస్ఐ తెలిపారు.

గిరిజన ప్రజాప్రతినిధులకు సన్మానం



గిరిజన ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న మండల నాయకులు

శృంగవరపుకోట: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సండి సోమేశ్వరరావు అధ్యక్షతన మండల గిరిజన ప్రజా ప్రతినిధులను బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం అహర్నిశలూ కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ పదవుల్లో గిరిజన ప్రజాప్రతినిధులకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సముచిత స్థానం కల్పించారని చెప్పారు. ఎంపీడీఓ శేషుబాబు, ఎస్.కోట సర్పంచ్ సంతోషికుమారి, వైఎస్సార్‌సీపీ విశాఖ పార్లమెంటరీ ఎస్టీ కమిటీ సభ్యుడు కేత వీరన్న, మాజీ ఎంపీపీ ఒంటి అప్పారావు, సర్పంచ్‌లు సన్యాసిరావు, డి.సంతోషికుమారి, మీనాకుమారి, ఎస్.దారప్ప, సన్యాసిరావు, ఎంపీటీసీలు లక్ష్మి, మాజీ సర్పంచ్‌లు ఒంటి చిన్నాలమ్మ, గొర్లె దేముడు, జి.దేముడమ్మ, కేత వీరన్న, మాజీ ఎంపీటీసీ పోతయ్య, అర్జున్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సీహెచ్ కేశవరావు ఆధ్వర్యంలో బుధవారం ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. పలువురు అధ్యాపకులు ఆదివాసీల చరిత్ర, వారి సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు వివరించారు. గిరిజన విద్యార్థులు ధింసా నృత్యాలతో అలరించారు.

సక్రమంగా వైద్యసేవలందించాలి



'ఫ్యామిలీ డాక్టర్' వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ భాస్కరరావు

గజపతినగరం: 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం ద్వారా ప్రజలకు సక్రమంగా వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్ఓ భాస్కరరావు వైద్యసిబ్బందికి సూచించారు. మరుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి అనూజ్‌రాయ్ ఆధ్వర్యంలో 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమంలో భాగంగా మధుపాడ గ్రామంలో బుధవారం నిర్వహించిన వైద్యశిబిరాన్ని ఆయన సందర్శించారు. శిబిరానికి వచ్చిన రోగుల సంఖ్య, మందుల పంపిణీ వివరాలను తెలుసుకున్నారు. అంతకుముందు గజపతినగరంలో ఆరోగ్యకార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. పిల్లలకు వ్యాక్సినేషన్‌తో పాటు గర్భిణుల వివరాల నమోదు తదితర అంశాలపై ఆరా తీశారు. మరు పల్లి వైద్యాధికారి సాయికృష్ణారెడ్డి పలు పీహెచ్‌సీల వైద్యులు, సీహెచ్ఓలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి ప్రసాద్, సిబ్బంది

బొండపల్లి: అగ్ని ప్రమాదాల నివారణపై గజపతినగరం అగ్నిమాపక కేంద్రం అధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో బోడసింగిపేటలోని ఓపెట్రోల్ బంకులో బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఆందోళనకు గురికాకుండా సమయస్ఫూర్తితో వ్యవహరిస్తే నష్టాన్ని తగ్గించవచ్చని అన్నారు. ప్రధానంగా పెట్రోల్ బంకుల్లో పనిచేస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఇసుక, నీటి బకెట్లను అందుబాటులో ఉంచాలని బంకు యాజమాన్యాని కి సూచించారు. అనంతరం ఫైర్‌సిబ్బంది బంకుల్లో మంటలు చెలరేగినప్పుడు ఏవిధంగా అరికట్టాలో ప్రయోగాత్మకంగా వివరించారు.

సెయింట్ జార్జ్ స్కూల్‌లో..

కొత్తవలస: రాజుపాత్రునిపాలెం గ్రామ సమీపంలోని సెయింట్ జార్జ్ స్కూల్‌లో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై కొత్తవలస అగ్నిమాపక శాఖ అధికారి వై.అశోక్‌కుమార్ బుధవారం అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాలకు గల కారణాలను, మంటలను అదుపు చేసే విధానం, ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

పైసా ఖర్చు లేకుండా ఇంటివద్దే వైద్యం



వైద్యసేవలందిస్తున్న డాక్టర్ ఆనంద్‌కుమార్

దత్తిరాజేరు: ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం ద్వారా ప్రజలకు పైసా ఖర్చులేకుండా, సమయం వృథా కాకుండా ఇంటివద్దే వైద్యసేవలందుతున్నాయని దత్తిరాజేరు పీహెచ్‌సీ వైద్యాధికారి ఆనంద్‌కుమార్ అన్నారు. మండలంలోని పెదమానాపురం గ్రామంలో బుధవారం ఆయన ఆధ్వర్యంలో 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శిబిరం ఏర్పాటు చేసి ఓపీ (అవుట్ పేషెంట్) సేవలందించారు. 107 మంది కి వివిధ వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి దీర్ఘకాలిక వ్యాధులతో మంచంపైన ఉన్న రోగులకు వైద్యపరీక్షలు చేశారు. సీజనల్ వ్యాధుల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

21,22న ఏపీఎన్‌జీఓ రాష్ట్ర మహాసభలు



గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఎన్‌జీఓలు

శృంగవరపుకోట: విజయవాడలో ఈనెల 21, 22వ తేదీల్లో నిర్వహించనున్న ఏపీఎన్‌జీఓ 21వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎస్. కోట తాలూకా ఏపీఎన్‌జీఓ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు పి.నారాయణరావు, ఆర్.రాము కోరారు. స్థానిక ఎన్‌జీఓ కార్యాలయంలో మహా సభలకు సంబంధించిన గోడపత్రికలను తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎస్‌టీఓలతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్.కోట తాలూకా ఎన్‌జీఓ సభ్యులు కె.రామసత్యం, కె.రమాదేవి, వి.ఎస్.సుగుణ, పి.సంతోష్‌కుమార్, సీహెచ్.కన్నయ్య, పి.సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కృష్ణారావు

చీపురుపల్లి: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జిల్లా సైన్స్ కో-ఆర్డినేటర్ మిరియాల కృష్ణారావు అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శాస్త్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో 'నాగసాకి డే'ను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జపాన్‌లోని నాగసాకి నగరంపై 1945 ఆగస్టు 9న అమెరికా చేసిన అణుబాంబుల దాడిలో వేలమంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. సాంకేతికత, సైన్స్‌పరిజ్ఞానం మానవ అభివృద్ధికి ఉపయోగపడాలే తప్ప వినాశనానికి కాదన్నారు. ప్రతీ విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఇన్‌చార్జి హెచ్ఎం పి.వెంకటరావు, ఉపాధ్యాయులు ఏ.సరస్వతి, మురళి, రమణమూర్తి, దేవి, అప్పలనాయుడు, ఈశ్వరరావు, చిట్టిబాబు, రవిశంకర్, మురళీమోహన్ పాల్గొన్నారు.